పత్రికాప్రకటన కాకినాడ నవంబరు 27, 2019.

జిల్లాలో వివిధ శాఖలలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల వివరాలను ఎపిసిఓఎస్ వెబ్ సైట్ నందు డిసెంబరు 15వ తేదీ నాటికి డేటా ఎంట్రీ చేయాలని, వివిధ శాఖల జిల్లా అధికారులను జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి ఆదేశించారు. బుధవారం నాడు కాకినాడ కలక్టరేట్ నుండి మండల, డివిజనల్ అధికారులతో ఎపిసిఓఎస్ విధానంపై మండల వీడియో కాన్ఫరెన్స్ కలక్టరు నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పరచిన అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగులను నియమించడం జరుగుతోందని వారికి నేరుగా జీతభత్యాలు వారి ఖాతాకు ప్రతినెలా 1వ తేదీ నాటికి జమ అయ్యేలా చర్యలు చేపట్టడం జరిగిందని కలక్టరు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధి కల్పనాధికారిని కో-ఆర్డినేటరుగా నియమించామని కలక్టర్ తెలిపారు. కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు వచ్చే జనవరి 1వ తేదీ నుండి నేరుగా వారి ఖాతాలకు జీత భత్యాలు జమ అవుతాయని ఆయన తెలిపారు. వచ్చే జనవరి 1వ తేదీ నుండి రెగ్యులర్ ఉద్యోగులతో పాటు వీరికి కూడా వారి ఖాతాలో జీత భత్యాలు జమ అవుతాయని కలక్టరు తెలిపారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు జి.పి.ఎఫ్, తదితర చెల్లింపులు తగ్గించి మిగిలినవి వారి ఖాతాలకు జమ అవుతాయన్నారు. వీరి జీతభత్యాలు ఆయా జిల్లా కార్యాలయాల నుండి చెల్లించబడవని ప్రభుత్వం వాటిని సంబంధిత వెబ్ సైట్ ద్వారా చెల్లిస్తుందని కలక్టరు తెలిపారు. ఎపిసిఓఎస్ వైబ్ సైట్ నందు డేటా అప్ లోడ్ చేసే విధానంను జెసి-2 జి.రాజకుమారి వివరించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవశకం పథకంనకు సంబంధించి ఈ నెల 30వ తేదీ నాటికి గ్రామ, వార్డు స్థాయిలో ఇంటింటి సర్వే పూర్తి చేయాలని కలక్టరు ఆదేశించారు. స్కీమ్ వారీ లబ్ధిదారులను మ్యాపింగ్ చేయాలని అదే విధంగా ఎమ్‌పిడిఓల లాగిన్ లో డేటా అప్ లోడ్ చేయాలన్నారు. పథకం అమలు, చేపట్టిన పనుల ప్రగతిపై కలక్టరు సబంధిత అధికారులతో చర్చించారు.

ఈ కార్యక్రమంలో జెసి జి.లక్ష్మీశ, జెడ్.పి సిఇఓ ఎమ్.జ్యోతి, మున్సిపల్ కమీషనర్ కె.రమేష్, వివిధ శాఖ జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)